# త్యాగమూర్తి మొగులప్ప

Autobiography



Borran Surekha

సురేఖ

# THYAGAMURTHI MOGULAPPA

Borran Surekha
B.A.III (Final Year)
TGSWRDC, Nizamabad.

SCHOOL OF
EMERGING WRITERS

We sincerely thank

Dr. ALAGU VARSHINI

Secretary, TGSWREIS

| | | |
|---|---|---|
| Book Title | : | Thyagamurthi Mogulappa |
| Author | : | Borran Surekha |
| Chief Editor | : | Dr. K. Sandhya Deepthi |
| ISBN | : | 9789348512048 |
| First Edition | : | 2024 |

Copyright c **Borran Surekha**

The authors are responsible for the contents of their papers compiled in the publication. The publishers or the printers or the editors are not responsible to any consequences of copyright infringement for the works presented in this volume. In spite of best efforts, there could be some errors in this publication and the reaches are requested to communicate any errors to the editors to avoid any such errors in future.

**Paramount Publishing House**

Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
Sales Offices:
Hyderabad
Plot No. A-531, H.No. 4-32-521, Phase-1, Allwyn Colony, Kukatpally, Hyderbad.
Ph. 7799000082
New Delhi
C/14, SDIDC Work Centre Jhilmil Colony, New Delhi-100095,
paramountpublishers@gmail.com I alluriasr2005@yahoo.com
Published by Krishna Prasad Alluri for Paramount Publishing House and printed by him at Sai Thirumala Printers.

SCHOOL OF
EMERGING WRITERS
TGSWREIS

# ముందుమాట

“బ్రహ్మో

# *Author's Note*

S

CHIEF EDITOR:
Dr. K. Sandhya Deepthi

ILLUSTRATIONS BY:
Lingampalli Venkatesh

# *Letter to the Readers*

To exist, is to create. We wish our young souls to become creators of stories —stories that talk that sing, that move; stories that show and wish to be seen. School of Emerging Writers is enthralled by the essential vision, which is to democratise creativity: to let the minds of our up-and-coming generation of story-tellers delve into every possible dimension of thought, to let their imagination unfold the 'very own' narratives and to let their expression be channeled around ways which leave a liberal room to manoeuvre in the process of self-discovery.

The Book-Writing Project is keen to reconnoiter the process of sharing common imagination and how such a united creative spirit eventually shapes assertiveness among students towards thought. Academics establish strict frontiers; sometimes, institutionalise the charisma of growing and learning within the classroom contexts. Nevertheless, no one is better than a mentor who can map through the mental geography of student community. As a diverse range of skills among students are ceasing to evolve due to a lack of diversity in opportunities— primarily in the arts — one needs to choose to be disquiet about limiting someone's potential by not creating opportunities. Because, as teachers and leaders, we need to create spaces; spaces that accommodate all variety of talents. For that reason, an initiative as this becomes instrumental in constructing one's own creative capabilities outside the traditional framework of academics; discovering and trusting their own selves as capable individuals. We therefore, dream of a liberal space where the boundaries of language, of genre and of subject are discerningly alleviated, helping students stand up to their own individual and collective anxieties.

The famous martial artist, cultural icon and often ideally referred to as "artist + philosopher", Bruce Lee states, "You must be shapeless, formless, like water. When you pour water in a cup, it becomes the cup. When you pour water in a bottle, it becomes the bottle. When you pour water in a teapot, it becomes the teapot. Water can drip and it can crash. Be water, my friend." 'To be water', as Bruce Lee unequivocally suggests, be the life-force of this endeavour; be immeasurably accommodative of everything and every infinitesimal idea sparkling far away in the imaginative minds of this young generation. Discover the brightest and the farthest stars.


Dr. K. Sandhya Deepthi
Coordinator,
School of Emerging Writers,
TGSWREIS.

# త్యాగమూర్తి మొగులప్ప


నాపేరు బొౌంద్రన్ సురేఖ. మా ఊరిపేరు దెగుల్‌వాడి, మండలం కంగ్టి, జిల్లా సంగారెడ్డి. మా తల్లిదండ్రులు నాన్న బొౌంద్రన్ మొగులప్ప, అమ్మ బొౌంద్రన్ సావిత్రి, అన్నయ్య శ్రీశైలం, అక్కయ్య శిల్ప. నానమ్మ సాలవ్వ, తాతయ్య తుకారం. అమ్మమ్మ బాలవ్వ, తాతయ్య పోచయ్య. నాకు ఇద్దరు మామయ్యలు బాల్‌రాజ్, నాగేష్. బాల్‌రాజ్ మామయ్య భార్య లక్ష్మి, నాగేష్ మామయ్య భార్య లలిత. ఇద్దరి మామలకి ఇద్దరు పిల్లలు, పెద్దమామ బాల్‌రాజ్‌కి కూతురు, కొడుకు సంధ్యారాణి, జ్ఞానేశ్వర్. చిన్నమామకి కూడా ఇద్దరు పిల్లలు కూతురు శ్రీతేజ, కొడుకు ఓంకార్.

మా నాన్న వాళ్ళ అమ్మపేరులోని మొదటి అక్షరం 'స'తో మొదలైంది. కాబట్టి మా నాన్న తన కూతురు పేరు కూడా 'స' (సురేఖ) అక్షరంతో పెట్టాడు. నా నిక్ నేమ్ ప్రియాంక, అన్న నిక్ నేమ్ టింకు.

నేను మా తాతయ్య నుండి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఏం నేర్చుకున్నానంటే వస్తువులను ఎలా జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఇప్పటికి మా తాతయ్య వాడిన భజన వస్తువులు అలాగే ఉన్నాయి. దేవుళ్ళ కథల పుస్తకాలు తాతయ్య దగ్గర ఉన్నాయి. ఆ దేవుళ్ళ కథలను ఇప్పటికి చదువుతుంటాను. మా తాతయ్య చిన్నప్పుడు కుస్తీ పోటీల్లో పాల్గొనేవారు. మా తాతయ్యకు కుస్తీ పట్టడం కూడావచ్చు. మా అమ్మమ్మ నుంచి అందరితో ఎలా నడుచుకోవాలో నేర్చుకున్నాను.



సురేఖ




## సురేఖ

మా పెద్దమామయ్య దగ్గర నుండి ఎక్కడ ఎలా ఉండాలో, ఎలా వినయంగా ఉండాలో నేర్చుకున్నాను. పెద్ద అత్తమ్మ నుండి ఎలా డిగ్నిఫైడ్‌గా ఉండాలో, ఇంకా ఎలా వంటలు వండాలో నేర్చుకున్నాను. మా పెద్ద అత్తమ్మ మల్టీ ట్యాలెంటెడ్ పర్సన్. ఎందుకంటే మా పెద్దత్తమ్మ బట్టలు కుట్టడంలో, బొమ్మలు వేయడంలో అలాగే మగ్గం వేయడంలో ఎంతో నైపుణ్యం కలిగివుంది. ఎన్ని పనులు చేసినా అస్సలు అలిసిపోదు. చకచకా చేసేసుకుంటుంది. మా చిన్న మామయ్య నుంచి డబ్బు ఎలా సంపాదించాలో, అందరితో ఏవిధంగా ఉండాలో నేర్చుకున్నాను. చిన్న అత్తమ్మ నుండి ఎలా పనిచేయాలో నేర్చుకున్నాను. మా చిన్నత్తమ్మ పొలం పనులు బాగాచేసేది. అత్తమ్మకు చెరుకు కొట్టడం, ఇటుక బట్టీ ఇలాంటి పనులు కూడావచ్చు.

నాకు నాన్న అంటే ప్రాణం. నేను చిన్నప్పటి నుండి ఇప్పటివరకు మా నాన్నను ఏమి అడగలేదు. ఎందుకంటే నాకు ఏం కావాలో నాన్నకి బాగా తెలుసు. మళ్ళీ నేను అడుగక ముందే కావాల్సినవన్నీ మా నాన్న నాకు తెచ్చి ఇస్తాడు. మా నాన్న తన కష్టాన్ని ఎవరితోను పంచుకోడు. మా అమ్మ తన సుఖ సంతోషాలను ఎవరితోను చెప్పుకోదు. మా అమ్మ తన జీవితంలో ఆనందంగా ఉంది, అంటే అది మా నాన్న వల్లనే మరియు తాతయ్య అమ్మపైన పెట్టుకున్న నమ్మకం. మా నాన్నకి ఇద్ద రు తమ్ముళ్ళు, అక్కచెల్లెలు ఎవరులేరు. మా నాన్న చిన్నవయసులోనే తన అమ్మని కోల్పోయాడు, అప్పుడు మా నాన్నకి తోడుగా ఎవరులేరు, వాళ్ళ నాన్న తప్ప. ఆ సమయంలో వాళ్ళ ఇద్దరి తమ్ముళ్ళను మా నాన్నే చూసుకున్నాడు.





## సురేఖ

ఊర్లో కూడా వాళ్ళకు ఎవరు ఏం సహాయం చేసేవారు కాదు. ఆ సమయంలో మా నాన్నే వంటచేసేవాడు. మా నాన్న వాళ్ళ తమ్ముళ్ళ కోసం చదువుకూడా మానేసి, చదువుకు దూరం అయ్యాడు. ఈవిధంగా తన జీవితం మొత్తం వాళ్ళ తమ్ముళ్ళకు సేవలు చేస్తూ బ్రతికాడు మా నాన్న. ఆ తర్వాత మా నాన్న చిన్నవయసులోనే పెళ్ళి చేసుకొని, మా అమ్మ కూడా వాళ్ళ కోసం అన్ని విధాలుగా సేవలు చేసింది. ఆ సమయంలో మా అమ్మకు కూడా ఏ పని సరిగ్గా వచ్చేది కాదు. అలాంటి సందర్భంలో పెళ్ళి అయింది. అయినా సరే అమ్మా, నాన్న వాళ్ళ కష్టాలు మాత్రం ఎవరితోను పంచుకోకుండా తమ్ముళ్ళని మాత్రం సంతోషంగా చూసుకున్నారు. వాళ్ళ తమ్ముళ్ళను చిన్నప్పటి నుంచి పెద్దయ్యేవరకు మా నాన్నే చూసుకున్నాడు. వాళ్ళ ఇద్దరివి పెళ్ళిలు కూడా చేశాడు నాన్న. తను ఎన్నో కష్టాలు పడుతూ వాళ్ళను పెంచి పెళ్ళిలు చేశాడు. అయిన అప్పట్లో ఇంకా ఏమి తెలియని వయస్సు మా నాన్నది. తన జీవితంపైన ఆశలు వదిలేసుకున్నాడు.

**తనకు సంతోషం అంటే ఏంటో తెలీదు. కానీ కష్టం అంటే ఏంటో తెలుసు.** మా నాన్న తన కాళ్ళపై తను నిలిచి ఎవరి దగ్గర చెయ్యి చాచకుండా బ్రతికాడు. మా నాన్న కూడా హాస్టల్‌లోనే చదువుకున్నాడు. మా నాన్నకి హాస్టల్ అనుభవాలు అన్నీ తెలుసు. మా నాన్న తన అనుభవాలు అప్పుడప్పుడు మాతో పంచుకునేవాడు. అప్పుడు మాకు కూడా మేము మా నాన్నలాగే అని అనిపించేది. ఎందుకంటే నేను, మా అన్న హాస్టల్‌లోనే చదువుకున్నాం కాబట్టి. హాస్టల్‌లో చదవనిది అంటే మా అక్క ఒక్కామెనే. అక్క చిన్నప్పటినుంచి పెద్దగా అయ్యేవరకు అమ్మ, నాన్నను విడిచి ఒక్కరోజు కూడా లేదు. అందుకని మా అక్క హాస్టల్‌లో చదవలేదు. భూమికి ఎంత సహనం ఉందో అంతకు మించి మా అక్కకి సహనం ఉంది. తనకు మా అందరి మనస్సులు తెలుసు మరియు తాను తనకు వచ్చే బాధనైనా, కష్టాన్నైనా ఎవరితోను షేర్ చేసుకోదు.





## సురేఖ

చిన్నప్పటినుంచి ఇప్పటివరకు మా నాన్నకు అక్క ఏమి అడిగింది లేదు. ఆమె ఆనందం మా అమ్మనాన్నలోనే చూసుకుంటుంది. వాళ్ళ కోసం ఏదైనా  చేయడానికి సిద్ధం అవుతుంది మా అక్క. మా అక్క తన భావాలు ఆమె డైరీలో రాసుకుంది. కానీ మేము మాత్రం ఒకసారి కూడా ఆ డైరీని చూడలేము, కానీ తన పెళ్ళి అయిన తరువాత ఆ డైరీని చూశాం. అప్పుడు తాను ఒక్కటే ఫీల్ అయింది. అదేమిటంటే ఆమె చిన్నప్పటినుంచి ఒక్కసారి కూడా అన్నకి రాఖీ కట్టలేదు. ఎందుకంటే అన్న చిన్నప్పుడు అమ్మమ్మ, తాతయ్య వాళ్ళ దగ్గరే ఉండేవాడు. దేగుల్‌వాడి ఊరికి వచ్చేవాడు కాదు. అన్న ఎప్పుడు రాఖీ పండుగకు పెద్దకొడప్‌గల్‌లో ఉండేవాడు. అక్క ప్రతీసారి రాఖీ పండుగకు అన్నకోసం ఒక రాఖీ దాచిపెట్టేది. అన్న మాత్రం దసరా, సంక్రాంతి పండుగలకు మాత్రమే ఊరికి వచ్చేవాడు. అక్కకి ఒక్కసారి కూడా రాఖీ కట్టడానికి వీలుకాలేదు. అందుకని అక్క తన డైరీలో ఈ ఫీలింగ్స్‌ని రాసుకుంది.

అది కూడా పెళ్ళి అయిన తరువాత మాకు ఆ డైరీ చదివితేనే తెలిసింది ఆమె ఫీలింగ్. అప్పుడు మా అన్న ఎలాగైనా అక్కతో రాఖీ కట్టించుకోవాలనుకున్నాడు. అప్పటికే అక్కకు కొడుకు పుట్టాడు. అక్క కొడుకు పేరు రక్షిత్, నిక్ నేమ్ బన్ని. అప్పుడు అక్క అన్నకి రాఖీ కట్టింది. అది కూడా అక్కకు కొడుకు పుట్టిన తరువాత కట్టింది. ఇప్పటికి కూడా ఆమె ఎవరితోను ఏమి చెప్పుకోదు. మా నాన్నకి అక్క అంటే చాలా చాలా ఇష్టం, ఎందుకంటే నాన్న ఏది అంటే అక్క అది అంటుంది. చిన్నప్పటి నుంచి నాన్న మాట ఒక్కటి కూడా కాదు అనలేదు. మళ్ళీ తన పెళ్ళి కూడా నాన్నకు ఇష్టపరంగానే జరిగింది. అది కూడా అక్కకు ఎంగేజ్‌మెంట్ ఫిక్స్ అయిన తరువాత తెలిసింది. ఆమెకి పెళ్ళి చేస్తున్నారు అని అయిన మా అక్క ఎందుకు పెళ్ళి చేస్తున్నారు ఇంత తొందరగా అని ఒక్కమాట కూడా నాన్నకు అనలేదు. ఎందుకంటే అక్కకి అమ్మ, నాన్న అంటే యిష్టం అని చెప్పలేదు, కానీ వాళ్ళు ఇద్దరు ఆమెకు ఊపిరితో సమానం.



**సురేఖ**



నాన్నకు అక్కపైన చాలా నమ్మకం ఉండేది. ఎందుకంటే అక్క ఏది చెప్పిన కాదు అనీ ఎప్పుడు అనదు, అనలేదు. ఎందుకంటే నాన్న ఏది చేసినా కరెక్టుగానే చేస్తాడు అని అక్కకి గట్టి నమ్మకం. అక్కకు అమ్మ అంటే పిచ్చి యిష్టం. నాన్న ఏది తెచ్చిన అక్క అమ్మకి దాచిపెడుతుంది. అక్కకి ఒక అలవాటు ఉండేది, అది అమ్మ, నాన్న తిన్న తరువాతనే అక్క ప్రతిరోజు తినేది. నాన్నకి అక్కని చూడాలనిపిస్తే అక్క దగ్గరికి వెళ్ళి వచ్చేవాడు. నన్ను చూడాలనిపిస్తే నా దగ్గరికి వచ్చేవాడు. నాన్న ఇప్పటివరకు నామీదగానీ అక్కమీదగానీ ఒక్కసారి కూడా చెయ్యి చేసుకోలేదు. కానీ మా అన్నని నాన్న ఒకసారి కొట్టాడు, ఎందుకంటే చిన్నప్పుడు చదువుకోమని. మా నాన్నకి కొడుకు పుడితే శ్రీశైలం అని పేరు పెడుతా అని శ్రీశైలం వెళ్ళినప్పుడు మొక్కుకున్నాడు. అందుకని అన్నపేరు శ్రీశైలం అని పేరు పెట్టాడు.

నాన్నకు స్పెషల్ పర్సన్ ఎవరంటే అన్న ఒక్కడే. మాకు అన్నను చూస్తే చాలు నాన్నను చూడాల్సిన అవసరం ఉండదు. ఎందుకంటే అన్న మొత్తం డాడిలానే ఉంటాడు. అమ్మకైనా, నాన్నకైనా, అక్కకైనా, నాకైనా జీవితంలో స్పెషల్ పర్సన్ ఎవరంటే అన్న ఒక్కడే. అన్న ఆలోచనలు ఎలా ఉంటాయి అంటే నాన్న ఆలోచనలకి ఈక్వల్‌గా ఉంటాయి. అందుకే మా అన్నలో నాన్న కనిపిస్తాడు. నాన్నకి అన్న తరువాతనే ఎవరైనా. నాన్న ఎప్పుడు అన్న గురించే ఆలోచిస్తాడు. మాకు అందరికి దేవుడైనా, హీరో అయిన, ఫేవరేట్ పర్సన్ అయిన, ఇంపార్టెంట్ పర్సన్ అయిన నాన్న మాత్రమే. మా అందరికి మళ్ళీ అన్నకి ఇంపార్టెంట్ డే ఏంటి అంటే నాన్న బర్త్‌డే ఏప్రిల్ 3. అన్న మామయ్యలతో ఫ్రీగా ఫ్రెండ్లీగా ఉండేవాడు. ముఖ్యంగా చిన్నమామయ్యతో ఎక్కువగా ఉండేవాడు. ఎలా అంటే మామయ్యతో తిరగడం, తినడం, ఎక్కువ సమయాన్ని గడపడం, మామయ్యతోనే ఉండడం చూస్తే ఇద్దరు స్నేహితులేమో అన్నట్టు ఉండేవారు.




సురేఖ




సురేఖ ______________________________


అమ్మమ్మ అయితే చాలా బాగా చూసుకునేది అందరిని. అప్పుడు మాకు అనిపించేది నాన్నమ్మ ఉంటే ఎంత బాగుంటుండెనో అని... అమ్మమ్మ ఇంట్లో ఏదైనా స్పెషల్ వంటలు చేస్తే దాచిపెట్టి మేము స్కూలు నుండి ఇంటికి వచ్చాక ఇచ్చేది. ఎవరికి తెలియకుండా మనీ దాచి అన్నకి నాకు ఇచ్చేది అమ్మమ్మ. అన్నని మూడో కొడుకుగా భావించి చాలా జాగ్రత్తగా చూసుకునేది. అన్నమాత్రం తాతకు తప్ప ఎవరికి కూడా భయపడేవాడు కాదు. తాతయ్య దగ్గర పెరిగాం అందుకే ఎవరితో ఎలా ఉండాలో నేర్చుకున్నాం. మా తాతయ్య ఎవరికి ఎంత ఇంపార్టెన్స్ ఇవ్వాలో అంతే ఇంపార్టెన్స్ ఇస్తాడు. మా నాన్న మాత్రం అలా ఇలా కాదు. అందరిమీద పాపం జాలి చూపిస్తాడు.

స్కూల్‌లో నన్నయినా, అక్కనైనా, అన్ననైనా టీచర్స్ వాళ్ళ నుండి చాలా ప్రేమ పొందేవాళ్ళం. ఒకవేళ స్కూల్‌కి వెళ్ళకపోతే టీచర్స్ అందరు అడిగేవారు. ఎందుకు రాలేరు అని కొన్నిసార్లు మాకోసం టీచర్లు ఇంటికి వచ్చేవారు. మేము ఎప్పుడు అడిగిపించుకునే రేంజ్‌లో ఉండేవాళ్ళం, కానీ కాలేజ్‌లో మాత్రం అలా కాదు ఒకటి అనుకుంటే ఇంకొకటి అయింది. కాలేజ్‌లో అనుకున్నవి జరగలేవు, కానీ అనుకోలేనివి జరిగాయి.

మా నాన్న జాలి చూపించడం వల్లనే వాళ్ళ తమ్ముళ్ళను చిన్నగా ఉన్నప్పటి నుంచి పెద్దగయ్యేవరకు ఎంత బాగా పెంచాడు అంటే అంత బాగా పెంచాడు. వాళ్ళకు చాలా ఇంపార్టెన్స్ ఇచ్చేవాడు మానాన్న. మా నాన్న హాస్టల్‌లో ఉన్నప్పుడు ఫోన్లు లేకుండే అప్పుడు నాన్న ఏదైనా విషయం వాళ్ళ పేరెంట్స్‌కి తెలపాలి అనుకుంటే ఉత్తరం ద్వారా తెలుపుతుండే.






INDIA
15
B. Megulappa S/ Tutkappa
(B.C) Colony Degulwadi
village: Degulwadi post
kangti: T.Q. Narayanakhed
PIN 5 0 2 2 8 6
Dist: Medak.


Nagarjuna Sagar
12-9-1992
Dear Mogalappa.
B. Mogalappa 10th class
A.P.S.W.R. School
Naglavagu
Tq. Narayana Khed
Dist. Medak
PIN 502287

నాన్న వాళ్ళ పెద్దమ్మ కొడుకులు కూడా నాన్నతో ఏదైనా అవసరం ఉంటే ఉత్తరం ద్వారానే తెలుపుతుండే. నాన్నకు కూడా ఏమైనా స్టడీ పరంగా అవసరం ఉంటే ఉత్తరం పంపించేవాడు. ఈ విధంగా నాన్న వాళ్ళ అమ్మ నాన్నల బాగోగులు తెలుసుకుంటు హాస్టల్‌లో చదువుకునేవాడు. సెకండ్ సాటర్డే అందరికి పేరెంట్స్ వస్తే నాన్నకు మాత్రం ఎవరు రాకపోతుండే అప్పుడు నాన్న చాలా బాధపడేవాడు. నాన్న కూడా వాళ్ళ తల్లిదండ్రుల గురించి బాగా అర్థం చేసుకునేవాడు.

అందరు తల్లిదండ్రులు వస్తే హ్యాపీగా ఉండేవారు, కానీ నాన్న మాత్రం వాళ్ళ ఫ్రెండ్స్ నుంచి, కజిన్స్ నుంచి వచ్చే ఉత్తరాలతోనే సంతోషంగా ఉండేవాడు. ఆ ఉత్తరాలు చదివి, తిరిగి నాన్న ఉత్తరం రాసి పంపేవాడు, అప్పుడే వాళ్ళ తల్లిదండ్రుల గురించి తెలిసేది నాన్నకు. రెండవ శనివారం నాన్న నా దగ్గరికి వచ్చినప్పుడల్లా ఒకమాట చెప్పేవాడు. ఒకవేళ రెండవ శనివారం తల్లిదండ్రులు రాకపోతే ఆ ఫీలింగ్ ఎలా ఉంటుందో నాకు తెలుసు అని చెప్పేవాడు. ప్రతిసారి నా దగ్గరికి వచ్చినప్పుడు ఈ మాట కంపల్సరీ చెప్పేవాడు డాడి. కొన్నిసార్లు నేను డాడిని సెకండ్ సాటర్డే వద్దు అని చెప్పితే నాన్న నా మాట వినేవాడు కాదు. ఎందుకంటే హాస్టల్‌లో ఎలా ఉంటదో నాన్నకి ఎక్స్‌పీరియన్స్ తెలుసు కదా. అందుకే వద్దు అంటే కూడా వచ్చేవాడు నా దగ్గరికి.



पोस्ट कार्ड POST CARD
PHILATELY: KING OF HOBBIES
Collect Postage Stamps
contact:
Nearest Philatelic Bureau
पिन PIN
Do not write or print below this line



సురేఖ

నాన్న అలా హాస్టల్‌లో చదువుకున్నందుకు మమ్మల్ని చాలా అర్థం చేసుకుంటాడు. చదివిన చదువు వేస్ట్ కాకుండా నాన్న జాబ్స్‌కి ప్రయత్నిస్తుండేవాడు, కానీ అలా ప్రయత్నిస్తున్నప్పుడే మా నాన్న వాళ్ళ అమ్మ చనిపోయింది అని వార్త రావడం వలన ఇంటికి తిరిగి వచ్చాడు. అప్పటినుంచి ఇంటి దగ్గరనే ఉంటుండేవాడు నాన్న. ఇలా అవడం వలన వాళ్ళ తమ్ముళ్ళను చూసుకుంటు ఇంట్లోనే ఉండేవాడు నాన్న. అప్పటినుంచి నాన్న ఏ పని రాకపోయిన సరే ప్రతి ఒక్క పని నేర్చుకొని మరీ చేసేవాడు. వంట కూడా నాన్నే చేసేవాడు. అన్నీ పనులు చేస్తుండేవాడు నాన్న. చదివినందుకు ఏదైనా చెయ్యాలి, అనే పట్టుదల నాన్నకు ఉండేది. నాన్న ఎవరికి చేయి చాచకుండా జాబ్స్‌కి ఇంకా ప్రయత్నిస్తూనే ఉండేవాడు. అలా ఎవరి సపోర్టు లేకుండా నాన్న తన విజయం కోసం కష్టాలు పడేవాడు.

నాన్న ఎంతో కష్టపడితే అప్పుడు ఊర్లో వి.ఓ.ఏ. (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) ఉద్యోగం చేసేవాడు. ఆ ఉద్యోగం వచ్చిన నాన్న కొద్దిగా హ్యాపీగా ఫీల్ అయ్యాడు. ఆ ఉద్యోగం వల్ల వచ్చిన సాలరీ ఇంటి ఖర్చులకే ఉపయోగించేవాడు నాన్న. నాన్న ఎవరి సహాయం లేకుండా, తన విజయం తనకు ఇష్టమైన, సాటిస్‌ఫెక్షన్ అయిన ఉద్యోగం ద్వారా సాధించాడు. అప్పటినుంచి నాన్న పేరు తెలియని మనుషులు లేరు ఊర్లో. నాన్న పేరు చెప్పగానే గుర్తుపట్టేంత ఎత్తుకి ఎదిగాడు.





## సురేఖ

ఈవిధంగా తన లైఫ్ రన్ చేస్తు ఉన్నాడు. నాన్న అప్పటినుంచి లైఫ్ జర్నీ స్టార్ట్ చేశాడు. కానీ కొందరు ఓర్వలేని మనుషులు దెప్పిపొడిచే మాటలు అనేవాళ్ళు. ఎందుకంటే ఎంత సంపద ఉన్నా ఏం లాభం. తల్లిలేని జన్మ వ్యర్థమని కొందరు అనేవారు. ఇంకొందరు అహంకారం ఉంటే అలానే జరుగుతుందని అనేవారు. ఈవిధంగా ఒక్కొక్కరు ఎన్నో మాటలు అనేవారు. దాంతో నాన్న ఏం పట్టించుకొనేవాడు కాదు. ఎందుకంటే ముందే నాన్న వాళ్ళకు ఎవరు సపోర్టుగా లేరు అనీ ఎవరికి ఏం అనేవాడు కాదు. ఎవరు ఏం అన్నా కూడా నాన్న మనసులోనే ఉంచుకునేవాడు. ఇంట్లో ఎవరికి చెప్పేవాడు కాదు. నాన్న ఇప్పటికి ఎప్పటికి ఎవరిని నమ్మలేదు. అందుకని ఏమో ఎవరి చేతిలో మోసపోకుండా తనకు సాటిస్‌ఫెక్షన్ అయిన ఉద్యోగం చేస్తున్నాడు.

నాన్న ఎవరికి అన్యాయం చేయలేదు, అయిన దేవుడు మాత్రం మంచివాళ్ళకే కష్టాలు వచ్చేటట్టు చూస్తాడు. చెడ్డవాళ్ళకి మాత్రం కష్టాలే రావు. నాన్న విజయం వెనుక ఎవరు ఉన్నారంటే అమ్మ. తన గుండె ధైర్యం, తనకు తనపై ఉన్న నమ్మకం. అమ్మ మాత్రం కష్టజీవి, తనకు పనిలేకపోతే మనసంత వెలితిగా ఉంటుంది. అమ్మ ఎవరి మాటకు కూడా ఎదురు చెప్పేదికాదు. తన పని ఏంటో తను చేసుకునేది. ఎవరి దగ్గర నుండి ఒక మాట పడేది కాదు. నాన్నను ఎగతాళి చేసినవారు కానీ, నాన్నకు బాధకలిగే మాటలు మాట్లాడేవారు కానీ ఎవరైనా సరే సహాయంకొరకు నాన్న దగ్గరికి వస్తే వారిమీద జాలి చూపి సహాయం చేసేవాడు. నా దృష్టిలో మా నాన్న ఒక గొప్ప త్యాగపరుడు. నాన్న అందరిని మనవాళ్ళు అని అనుకుంటాడు. మా నాన్న పిల్లలను చాలా ఇష్టపడతాడు. మా నాన్న మమ్మల్ని సంస్కారంగా పెంచాడు. మా నాన్న మా మాటలకి చాలా విలువ ఇస్తాడు. మా నాన్న నాతో ఇంట్లో ఎప్పుడు ఒక్కటే చెప్పేవాడు. ఎవరిపైన కూడా డిపెండ్ అవ్వద్దు అని.



## సురేఖ



మా నాన్న నాతో ఎప్పుడు నువ్వు మా అమ్మలాగా ఉన్నావు అని అనేవాడు. నాన్న తన త్యాగాన్ని ఎవరితోను పంచుకోడు. నాన్న అన్ని విధాలుగా వాళ్ళ తమ్ముళ్ళను చూసుకునేవాడు, వాళ్ళకి ప్రతీ ఒక్కటి, అంటే వారికి చదువుల్లో అలాగే వేసుకునే బట్టలు, తినడానికి ఆహారం, ఖర్చులకేమైనా కావాలన్నా, ఎక్కడికైనా వెళ్ళాలి అనుకున్నా ఆలోచించకుండా ఎన్ని కావాలంటే అన్ని డబ్బులు ఇచ్చేవాడు. కానీ వాళ్ళు మాత్రం నాన్నను నువ్వు మాకు ఏం చేయలేదు అని అన్నారు. ఎంత చేసిన వాళ్ళ కంటికి ఏం చేయనట్టే కనిపించింది. అయినా సరే ఎవరు సరిగా జవాబు చెప్పలేదు. తన బాధ ఎవరితో చెప్పలేక ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి నాన్నది.

అనేక సమస్యల సంఘర్షణ శకుని అధర్మము, పన్నాగాలు, రాజ్యాధికారం, రాజ్యంమీద వ్యామోహం, భీష్ముని ప్రతిజ్ఞ, ద్రోణుని వ్యూహ, ప్రతివ్యూహాలు ఇవేవి ధర్మం ముందు నిలబడలేకపోయాయి. రక్తపు మడుగుల్లో తడిసిన నేల, వెన్నుపోటుమీద కత్రసాము చేసినట్టు ఉండే స్వార్థపు ఈ కలియుగంలో యుద్ధం అనివార్యం అయినప్పుడు దొరకవు. పద్మ వ్యూహాన్ని ఛేధించే అభిమన్యుడిలా, అర్జునుడికి గీతోపదేశం చేసే కృష్ణుడిలా, ఓడిపోతామని తెలిసిన తన స్నేహితుడి కోసం తన సోదరులతోనే యుద్ధం చేసిన దుర్యోధన పక్షాన నిలబడిన కర్ణుడిలా మా నాన్నను చూసి ఊర్లో కొందరు మాత్రం చాలా **బాధపడ్డారు.** ఎందుకంటే నాన్న చిన్నప్పటినుండి చేసిన పనులను వారు అందరు చూశారు కాబట్టి. ఎందుకో ఏమో సమాజంలో మంచివాళ్ళకి అన్యాయం ఖచ్చితంగా జరుగుతుంది.



సురేఖ



ఇంట్లో ఏం జరిగినా అమ్మా, నాన్న మాత్రం ఏ విషయాలు మాతో చెప్పరు. ఎక్కడ బాధపడతామో అని, అదే సంతోషకరమైన విషయాలు అయితే మాతో పంచుకుంటారు. ఊర్లో అందరికి తెలుసు నాన్న ఎలాంటివారో. కానీ కొందరివల్ల బాధపడాల్సి వచ్చేది. అది కూడా ఎలా అంటే అగ్గిమంటల్లో ఇంధనం పోస్తే ఎలా అయితే మంటలు ఎక్కువవుతాయో అలా కొందరి మాటల వల్ల బాధపడాల్సి వచ్చేది. నాన్న చిన్నప్పటి నుంచి ఎంత చేసినా వాళ్ళు పెద్దగా అయ్యేసరికి వాళ్ళ కంటికి మాత్రం వ్యర్థం అయ్యింది. నాన్న తనపైన ఆశలు వదులుకుని మరీ వాళ్ళని చూసుకుంటే, వాళ్ళు మాత్రం ఆఖరికి చేసిన అన్యాయం ఇదే. అప్పటినుంచి నాన్న ఎవరితో కూడా సరిగ్గా ఉన్న, తన లోపల మాత్రం చాలా బాధపడేవాడు, కొన్ని సమయాలలో మాత్రం చాలా ఫీల్ అయ్యేవాడు.

అయినా నాన్న మాత్రం బాధపడకుండా తనమీద తను నమ్మకంతో ధైర్యంతో ఉండి మమ్మల్ని సంతోషంగా ఉంచాడు. నాన్న తన బాధను మనసులోనే దాచుకొని మాతో మాత్రం చాలా సంతోషంగా ఉంటాడు. చిన్న వయసులోనే నాన్న తన సంతోషాన్ని కోల్పోయాడు. ఇప్పుడు కూడా నమ్మిన వాళ్ళే మోసం చేశారు, అయినా సరే కృంగిపోకుండా తన లైఫ్‌లో అన్ని బ్యాలెన్స్ చేస్తూ వచ్చాడు. మేము మాత్రం మా నాన్నలో వన్ మ్యాన్ షోని చూసాం. తన కష్టానికి మేము ఎన్ని చేసినా కూడా తక్కువే, నాకు నాన్నలా ఉండాలి అంటే చాలా ఇష్టం, నాకు కూడా నాన్నలా బతకాలి అనిపిస్తుంది. అన్నకైనా, అక్కకైనా, నాకైనా మా నాన్నే మాకు స్ఫూర్తి. మా నాన్న లైఫ్‌లో ఓటములు వచ్చే దారిని విజయానికి దారి వెతుక్కొని మరి విజయం సాధించాడు. నాన్న తన తమ్ముళ్ళ కోసం అన్నీ దూరం చేసుకున్నాడు. అన్నీ దూరం అయితే ఆ నొప్పి ఎలా ఉంటుందో నాన్నకు బాగా తెలుసు. ఇప్పుడైతే ఎవరు కూడా అలా అన్నీ దూరం చేసుకోరు. అన్నీ వదులుకొని నాన్న తన పుట్టిన ఇంట్లో నుండి బయటకు వచ్చేసాడు.





# సురేఖ

తన బాధ తనలో దిగమింగుకొని అందరితో సంతోషంగా ఉన్నట్టు కనిపిస్తుంటాడు. సొంతవాళ్ళే కాదంటే ఆ బాధ ఎలా ఉంటుందో అది నాన్నను చూస్తే బాగా అర్థమవుతుంది. కానీ నాన్న మాత్రం ఇల్లుకట్టి ఆ ఊర్లోనే తల ఎత్తుకొని బతుకుతున్నాడు. నాన్నను ఎవరైతే చిన్నచూపు చూశారో వాళ్ళందరికీ నాన్న గుణపాఠంగా మాటల్లో చెప్పక చేతల్లో చూపించాడు. నాన్న ఎలా అంటే తక్కువ మాట్లాడడం ఎక్కువగా పని చేయడం, ఇది చాలా ఫాలో అవుతాడు. ఎందుకంటే ప్రతి ఒక్కరు ఎన్నో చెప్తారు, కానీ చేయడం తక్కువ. నాన్న మాత్రం తక్కువ చెప్పి ఎక్కువ చేతల్లో చూయిస్తాడు. నాన్న ఎవరితో మాట పడడు. ఎవరినుంచైనా ఏమైనా వినలేని మాటలు వింటే వాళ్ళ ముఖం కూడా చూడడు. అమ్మ నాన్నల గుర్తింపు ఏంటి అంటే వాళ్ళు చేసిన కష్టం, వాళ్ళు మోసిన బరువు బాధ్యత మాత్రమే.

అమ్మమ్మ తాతయ్య వాళ్ళు ఊర్లో పేరుప్రతిష్ఠలు పొందినవారు. వాళ్ళకి అన్యాయం అంటే అస్సలు నచ్చదు. తాతయ్య అయితే అన్యాయం చేసేవాళ్ళకి చాలా దూరంగా ఉంటాడు. అలాంటివి ఇంటి దగ్గరకు కూడా రానివ్వడు. తాతయ్య మమ్మల్ని ఎప్పుడు మెచ్చుకునేవాడు. ఎందుకంటే తన కూతురు పిల్లలను అన్ని విధాలుగా బాగుంటారు అని అందరితో చెప్పేవాడు.

అమ్మమ్మయితే నాన్నమ్మ లేనిలోటు తీర్చింది. అమ్మమ్మ మమ్మల్ని చూసుకునే విధానాన్ని చూస్తే నాన్నమ్మ గుర్తుకు వచ్చేది కాదు. అమ్మమ్మ మాకు ఉన్నందుకు నాన్నమ్మ లేదు అని కూడా గుర్తుకురాదు. నాకైతే అమ్మమ్మనే నాన్నమ్మ మళ్ళీ తాతయ్య కూడా ఎందుకంటే నాకు ఊహ తెలిసినప్పటి నుంచి నేను అమ్మమ్మ తాతయ్య వాళ్ళ దగ్గరే పెరిగాను. అమ్మమ్మయితే ఒక బాధ్యతగా పెంచింది.



సురేఖ



సురేఖ

నా దృష్టిలో నాన్న...
జీవితంలో ప్రతి సందర్భంలో మనం
ఏదో ఒక కారణం చేత ఒక తోడుంటే
బాగుంటుందేమో అనుకుంటాం...
ఆ తోడుతో కబుర్లు చెప్పుకుంటాం
ఆ తోడు వలన కొండంత ధైర్యంతో బ్రతికేస్తాం...
నాన్న అనుబంధం అంతులేని ఆనందం
నాన్న అంటే నాతో నడిచేవాడు
నాన్న అంటే నా సంతోషాన్ని కోరేవాడు
మన సంతోషంలో తన సంతోషాన్ని చూసుకునేవాడు
తన కష్టాన్ని తెలవకుండా మనల్ని పెంచేవాడు
మా దేవుడు మా నాన్న
నాన్నకు ఇష్టమైన కూతురు అనిపించుకోవడానికి
నేను నా జీవితంలో ఏదైనా దూరం చేసుకుంటాను
లవ్ యు డాడ్ అన్‌టిల్ మై డెత్..

నా లైఫ్‌లో మా నాన్నే రోల్ మాడల్.. నేను ప్రతి ఒక్కటి నాన్న నుంచే నేర్చుకున్నాను. **త్యాగమనే మాటకు నిలువెత్తు నిదర్శనం, ఏదైనా తట్టుకొని నిలబడగల శక్తి మా నాన్ననుండే నేర్చుకున్నాను.** నాన్న మాత్రం తన లైఫ్‌లో ఎవరితోడు లేకపోయిన గుండెధైర్యంతో జీవిస్తున్నాడు. తన బాధంత గుప్పెట్లో పెట్టుకొని పైకి మాత్రం వీరుడిలా కనిపిస్తాడు మా నాన్న. నాన్న ఎవరిని కూడా మోసం చేయకుండా అందరికి ప్రేమతో దగ్గరయ్యాడు. తన మాట వలన తన గుణం ఏంటో చెప్పేవారు. ఇప్పుడైతే నాన్న పేరు చెప్తే తెలియని మనిషి లేరు, పేరు చెప్తే చాలు తన లైఫ్ స్టోరీ చెప్పేంత ఎత్తుకి ఎదిగాడు.



సురేఖ



# సురేఖ

నాకు నాన్నతో ఉండాలంటే ఇష్టం కానీ, చిన్నప్పటి నుంచి అమ్మమ్మ దగ్గరనే ఉన్న.. వెళ్తే దసరాకి మరియు సంక్రాంతికి మాత్రమే ఇంటికి వెళ్ళేదాన్ని, తరువాత ఎప్పుడు కూడా ఇంటికి వెళ్ళేదాన్ని కాను. ఇంకా సమ్మర్ హాలిడేస్‌లో వెళ్ళేదాన్ని. అందుకనెనేమో నాన్నతో స్పెండ్ చెయ్యాలంటే జీవితం మొత్తం నాన్నతోనే గడపాలనిపిస్తుంది. కానీ హాస్టల్‌లో ఉండడం వలన నాకు వీలు ఉండదు. ఒకవేళ ఇంటికి వెళ్తే మళ్ళీ హాస్టల్‌కి రావాలనిపియ్యదు. కానీ తప్పదు, నాన్న కోరిక వల్ల రావాల్సివస్తుంది. నాన్న కోరిక ఎలాగైనా నెరవేర్చాలి. నాన్న ఎలాంటే తన పిల్లలు దూరంగా ఉంటేనే బాగా చదువుతారు అని గట్టిగా నమ్ముతాడు. మళ్ళీ ఎక్కువ ప్రేమ పెంచుకోవద్దు అని నాతో చాలా సార్లు చెప్తాడు నాన్న. నేను ఇంట్లో చిన్నదాన్ని. నాన్న నన్ను వాళ్ళ అమ్మలాగా చూసుకుంటాడు. నాన్న నన్ను చాలా గారాబం చేస్తాడు. చిన్నప్పటి నుంచి ఇప్పటికి నాపైన నమ్మకం చాలా ఉంది. నీ జీవితమే ఓ కురుక్షేత్రం నాన్న! మాకు.

నాన్న నేను నీకు దూరంగా ఉంటేనే ఇంత ప్రేమ పెంచుకున్న నీపైన అదే ఒకవేళ చిన్నప్పటి నుంచి నీ దగ్గరనే ఉంటే ఇంకా నేను అక్కలాగా నిన్ను వదిలి ఉండకపోయేదాన్ని కావచ్చు నాన్న. కొన్ని విషయాలు నీతో ఎక్స్‌ప్రెస్ చెయ్యలేను కానీ నిన్ను మాత్రం నా మనసులో ఏం అనుకుంటానో అది మాత్రం కరెక్టుగా కనిపెడతాడు. నాన్న నాకు రియల్‌గా కనిపించిన దేవుడు. ఇంట్లో కూడా ఏమైనా కావాలి అంటే అడగకముందే అన్ని తెచ్చిపెడతాడు నాన్న. నాన్న ఇప్పుడైతే చాలా సంతోషంగా ఉన్నాడు. అన్న పెళ్ళి ఫిక్స్ చేశారు. అన్న తన తండ్రిమాట వలన తన ఇష్టాన్ని కూడా చేంజ్ చేసుకున్నాడు. అన్న నాన్నను తన ప్రాణం కన్న ఎక్కువగా చూసుకుంటాడు.



సురేఖ



సురేఖ

ఇక అమ్మను చూస్తే, అమ్మలా ఏం పట్టించుకోకుండా తన పని తాను చేసుకోవడం బెస్ట్ అనిపిస్తుంది. మా అమ్మ దేని గురించి ఆలోచించదు తన పని తాను చేస్తుంది. అక్కయితే ఒక్క పని కూడా ఎవరికి చెప్పకుండా అన్ని పనులు తానే చేసుకుంటుంది. అక్క వలన నాన్న ఎప్పుడు కూడా బాధపడలేదు, మరి నా గురించి అయితే నా మనసు ఏంటో నీకు తప్ప ఎవరికి తెలియదు నాన్న. నన్ను బాగా అర్థం చేసుకుంది, నీవు ఒక్కడివే నాన్న. నేను నీతో తప్ప ఎవరితోను ఓపెన్‌గా ఉండను. నేను నీతోను తప్ప ఎవరితోను ఏం షేర్ చెయ్యను. ఎందుకో ఏమో నాకు నాన్నతో తప్ప ఎవరితోను ఏం కూడా చెప్పుకోవాలనిపియ్యదు. నాన్నతో ఉన్నంత ఫ్రీగా ఎవరితోను ఉండలేను. నన్ను నాన్న తప్ప ఎవరు సరిగ్గా అర్థం చేసుకోరు. నేను ఎవరికి అర్థంకాను తొందరగా. నాకు ఎవరిని నమ్మాలనిపియ్యదు. మా తాతయ్యలాగా ఇప్పటికి ఎప్పటికి అమ్మ నాన్నను తప్ప నేను ఎవరిని నమ్మను.

**I don't know another world but I know only the world of mom, dad. My mom and dad are great warriors.**

నాన్న ఇప్పటికి నన్ను చిన్న పిల్లలాగానే ట్రీట్ చేస్తాడు. అమ్మా నాన్నతోనే నేను హ్యాపీగా ఉంటాను. నా లైఫ్‌లో ఫస్ట్ ఇంపార్టెన్స్ నాన్న అమ్మ తరువాతనే ఇంకా ఎవరైనా. నాకు మాత్రం తెలిసిన దేవుళ్ళు అమ్మా నాన్నలే.

నాకు నా లైఫ్‌లో ఏం ఆశలు లేవు, కానీ ఒక కోరిక ఉంది. అది ఏంటి అంటే నాకాళ్ళపైన నేను నిల్చోవాలి. అది కూడా నాన్న ఇన్స్పిరేషన్‌తో, నాకంటు ఒక గుర్తింపు కావాలి అంతే.

నా లైఫ్‌లో నాకు ఇష్టమైన రిలేషన్ మామ, నాకు చిన్నమామ అంటే చాలా యిష్టం. తనతో టైం స్పెండ్ చేయ్యాలంటే ఇంకా ఇంకా యిష్టం. మా అమ్మ తన బాధను నాతో పంచుకోవాలని నాకు అనిపిస్తుంది, కానీ అమ్మ మాత్రం ఎవరితోను పంచుకోదు. నాకు తెలిసి మా అమ్మలాగా ఎవరు కూడా పనిచెయ్యరు. అమ్మకు గొడవలు అంటే అసలు ఇష్టం ఉండవు. అసలు అమ్మకు గొడవ పడడం రాదు.





తాతయ్యకు అమ్మ అంటే చాలా యిష్టం, కానీ అది మాత్రం తాతయ్య ఎక్స్‌ప్రెస్ చెయ్యడు. అమ్మయితే తాతయ్యకు భయపడుతుంది. తాతయ్య మాటకి ఇంట్లో అందరం చాలా విలువ ఇస్తాం, తాతయ్య మాటకి ఎవరు కూడా ఎదురుచెప్పము. తాతయ్య ఏ మాట అంటే ఆ మాట మీదనే నడుచుకునేవాళ్ళం. పనిచేయడంలో తాతయ్య, అమ్మ ఒక్కటే. ఏదైనా పనిచేస్తే, ఆ పని ఎవరికి రాకుండా అలా పూర్తిచేస్తారు. నాన్న మాత్రం పనిచేస్తే అది క్లీన్ అండ్ నీట్‌గా పూర్తిచేస్తాడు. నాకు అమ్మతో కలిసి తింటేనే కడుపు నిండుతుంది. ఎందుకో ఏమో ఎప్పుడు అమ్మతోనే తినాలనిపిస్తుంది. అమ్మ తినేటప్పుడు నాకు డెయిలీ ముద్దలు పెడుతుంది.

అమ్మమ్మ వాళ్ళ దగ్గర ఉన్నప్పుడు చిన్నమామయ్య తినేటప్పుడు నాకు ముద్దలు పెడుతు తినేవాడు. ఇప్పుడు మాత్రం ఇంటిదగ్గర అమ్మ ముద్దలు పెడుతుంది. అప్పుడు కడుపు నిండినట్టు అనిపించేది నాకు. నా లైఫ్‌లో ఇంత ఎంజాయ్ ఉంది అంటే అది మా నాన్న, అన్న యిచ్చిన ఫ్రీడం వల్లనే. అన్న ఎప్పుడు నన్ను లైఫ్‌ని ఎంజాయ్ చెయ్యి అని చెప్తాడు. అన్న మాత్రం నాన్న అనుకున్న విధంగా పెరిగాడు. అందుకే నాతో అన్న ఎప్పుడు స్టడీతో పాటు ఎంజాయ్ కూడా ఇంపార్టెంట్ అని చెప్పేవాడు.





# సురేఖ

అమ్మ, నేను లాఫింగ్ లవర్స్, మేము ఎప్పుడు నవ్వుతూనే ఉంటాం. అమ్మ కొన్నిసార్లు నాతో చెప్పలేని విషయాలు చెప్పేది, అప్పుడు నాకు అనిపించేది ఆడపిల్ల జీవితం ఇలా ఉంటుందా అని, ఎవరికైనా చిన్నప్పటి నుండి పెద్దగా అయ్యేవరకు తెలీదు. తేడాలు ఎన్ని చూస్తామో, అమ్మను నేను ఎన్ని విధాలుగా చూసిన తనలాగా అవ్వను కావచ్చు అనిపిస్తుంది. ఎందుకంటే అమ్మకు పని తప్ప వేరే ధ్యాసనే ఉండదు. మళ్ళీ తను ఎవరితోను ఒక మాట కూడా పడదు. ఒకవేళ మాట పడ్డ కూడా వాళ్ళ ముఖం చూడదు. అమ్మ అందరికంటే నన్ను చాలా చాలా యిష్టపడుతుంది. నేను ఇంట్లో చిన్నదాన్ని. అందుకే నన్ను చాలా గారాబంగా పెంచారు. నన్ను ఎవరు ఇంట్లో తిట్టేవారు లేరు. నాన్ననైతే ఒక మాట కూడా అనడు, మళ్ళీ అననివ్వడు.

నన్ను ఒక పని కూడా చేయనివ్వరు. అమ్మ అయితే తన పని చేసుకొని నన్ను నిద్రలేపుతుంది. అన్నయ్య అయితే ఎటు వెళితే అటు తనతో తీసుకెళ్తాడు నన్ను. మళ్ళీ వాళ్ళ ఫ్రెండ్స్‌తో ఉన్న కూడా నన్ను తనతో తిరగడానికి తీసుకెళ్తాడు. అక్క నాకు చెప్పకుండా తనే అన్ని పనులు చేసేది. ఇప్పుడు ఆమెకి పెళ్ళి అయిన తరువాత నేను అన్ని పనులు నేర్చుకుంటున్నాను. అమ్మతో కలిసి అన్నీ నేర్చుకుంటున్నాను. నేను అమ్మమ్మ వాళ్ళ దగ్గర ఉన్నప్పుడైతే అత్తమ్మ దగ్గర కూర్చుబెట్టుకొని నాతో వంట చేయించేది. కొన్ని వంటలు అయితే అత్తమ్మ వల్ల నేర్చుకున్నాను. మా చిన్నమామయ్య కూడా చాలా బాగా వంటలు చేస్తాడు. ఇంట్లో ఏం చెయ్యాలి అనుకున్నా, అది పెద్ద అత్తమ్మ మరియు చిన్నమామ డెసిషన్ వలన డిసైడ్ అవుతుంది. ఆఖరికి అయితే మంచి వంటలు రెడీ చేస్తారు.




సురేఖ



**సురేఖ**

అమ్మనే నేను...
అమ్మ తన గుప్పెట్లో
పెట్టుకొని నన్ను పెంచింది
తన హృదయంలోనే
నా గుండె చప్పుడు వింటుంది
అమ్మ తన కడుపులో
నన్ను భద్రంగా దాచింది
అమ్మ మాటలే
నన్ను స్మరించింది
అమ్మ నవ్వులో
నన్ను మురిపించింది
అమ్మ కనురెప్పలతో
నా జీవితాన్ని కనిపెట్టింది
అమ్మ నా పాదాలు తన కాళ్ళపై
పెట్టుకొని
నన్ను నడిపించింది
నా మనసంత తనలో దాచుకుంది

నాన్న నీ లైఫ్‌లో ఏం కోల్పోయావో అన్నీ మా నుంచి మీకు ఇవ్వాలని అనుకుంటున్నాం. నాన్న మా వల్ల మీకు ఏ కష్టం రానివ్వము. మేము ప్రతి ఒక్కటి నీ నుండి నేర్చుకున్నాం. నాన్న నీకు ఎంత ఓపిక ఉందో అంతకంటే ఎక్కువగా ఓపికగా ఉండటానికి ప్రయత్నిస్తాం. నేను నా లైఫ్‌లో కూడా మీ కళ్ళలో నుంచి కన్నీటి చుక్క కూడా చూడద్దు అనుకుంటున్నాను నాన్న. నాన్న నీ కళ్ళలో నుంచి ఒక కన్నీటి చుక్క కూడా కిందపడ్డ మా ఊపిరి ఆగినట్టే. ఇది మాత్రం కచ్చితంగా జరుగుతుంది. నాన్న మీపైన ఉన్న ప్రేమను నేను మీకు ఎలా చెప్పాలో నాకు తెలియదు, నాకు ఎక్స్‌ప్రెస్ చెయ్యడం రాదు. నాన్న నేను మా ప్రపంచంలో మీ ఆనందాన్ని చూడాలని అనుకుంటున్నాము. మీ ప్రపంచంలోకి మమ్మల్ని తీసుకువచ్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది నాన్న.



సురేఖ

నాన్న మీ సామ్రాజ్యంలో ఉన్నన్నిరోజులు నేను ఒక రాణిలా ఉన్న అని అనిపిస్తుంది. మీకు ఏం చేసిన నా దృష్టిలో తక్కువే నాన్న. నాన్న మీకు నాపైన చాలా నమ్మకం కదా! ఆ నమ్మకాన్ని ఎలాగైనా నెరవేర్చుతాను. నా లైఫ్‌లో నాకు ఏం కావాలన్నా నా కన్న ఎక్కువ మీకే తెలుసు నాన్న. నాన్న నాకు ఏం వద్దు నీ నుండి, ఒక్కటి తప్ప అదేంటంటే మీరు ఎప్పుడు నాతోనే నా పక్కనే ఉండాలి. నాన్న నీకు వచ్చిన కష్టం యింకా ఈ ప్రపంచంలో ఎవరికి రావద్దు. నాన్న నీ ప్రపంచాన్ని అందరికి చూపించావు, మా ప్రపంచంలో మీ ఆనందాన్ని చూపించాలని అనుకుంటున్నాం. అమ్మ నాన్న మా సంతోషంలోనే మీ సంతోషాన్ని వెతుక్కుంటారు. నాన్న మీకు మా వలన సంతోషమైన రోజులు మొదలైనాయి...

నాకు నాన్నతోగాని, అన్నతోగాని, మామయ్యతోగాని రోజంత వాళ్ళతో ఉండాలి అంటే యిష్టం. నా వీక్‌నెస్ ఏంటంటే ఒంటరిగా ఉండడం. నేను ఇంట్లో కన్న ఎక్కువగా హాస్టల్లో ఉన్నాను. నాకు బయట ప్రపంచం ఎలా ఉంటుందో తెలియదు. నాకు తెలిసింది, హాస్టల్ ప్రపంచం మాత్రమే. అందుకే ఒంటరిగా ఉండడం అనేది నా వీక్‌నెస్. నాన్న అనుకున్న డ్రీమ్స్ అన్ని కంప్లీట్ అయ్యాయి. తన ఫస్ట్ కల ఏంటి అంటే తన నడవడికలో పెంచాలి అనుకున్నాడు, ఆ విధంగానే మేము పెరిగాం. తరువాత మమ్మల్ని చదివించాలనుకున్నాడు, చదివించాడు. అన్నయ్య డిగ్రీ కంప్లీట్, అక్క కూడా సేమ్. నెక్స్ట్ నేను డిగ్రీ చదువుతున్న. తరువాత అక్క పెళ్ళి చెయ్యాలి అని నిశ్చయించుకున్నాడు నాన్న. అక్కపెళ్ళి చేశాడు. అదికూడా అమ్మమ్మ వాళ్ళ ఊరికే ఇచ్చాడు. తరువాత అన్న పెళ్ళి ఫిక్స్ చేశాడు నాన్న.



సురేఖ



తన కలలు అన్ని నెరవేర్చుకున్నాడు. మమ్మల్ని మంచిదారిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడు మా నాన్న. నన్ను మాత్రం ఉద్యోగం వచ్చేంత వరకు చదివించాలన్నది నాన్న కోరిక. నాన్న ఏమైనా అనుకుంటే అవి మాత్రం కంపల్సరీగా పూర్తిచేస్తాడు. మా నాన్న తను చేయాల్సిన పనులను తన వయసులో చేయలేక, మాలో తన కలలను, కోరికలను నెరవేర్చుకుంటున్నాడు. ఎలాగైతే తాను ఒక పొజిషన్‌లో ఉండి బతకాలనుకుంటున్నాడో ఆవిధంగా మమ్మల్ని ఆ పొజిషన్‌లో పెంచుతున్నాడు మా నాన్న. తన కలలను మాలో చూసి ఆనందించుతున్నాడు మా నాన్న. మా నాన్నే మాకు ఒక దారిని వెతికి పెడుతున్నాడు, ఆ దారినే మేము ఫాలో అవుతున్నాము. మాకు కష్టం విలువ తెలియకుండా పెంచుతున్నాడు మా నాన్న. నా న్న వ మా తో ఎల్లప్పుడు నీడలా ఉంటూ, మాతోనే అన్ని చేయిస్తు ఉన్నాడు. మాకు మార్గాన్ని చూయిస్తూ ఒక లక్ష్యానికి చేరుకొనేటట్టు తయారుచేస్తున్నాడు.

## మా నాన్న మాట

నా వద్ద మా అమ్మ ఉంచిన రూపాయలు ఇద్దరి తమ్ముళ్ళ జీవితాలు మాత్రమే.

మా అమ్మ చనిపోయిన రోజు తేది. 18.12.1995, సోమవారం, ఏకాదశి. కావున అదేరోజు ఉదయం 7 గంటలకు మొత్తం కార్యము 12 గంటల వరకు పూర్తయింది. 11.45 గంటల నుంచి ఇంటి నుంచి బయల్దేరి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగింది. సోమవారం చనిపోయింది, శుక్రవారం దినాలు అయిపోయాయి.

18.12.1995 చనిపోయిన 22.12.1995 నాడు దినాలు అన్ని దేవతల పూజలు తలుపులు తెరిచియుంటాయి. కావున మా అమ్మ చనిపోయిన రోజు చాలా మంచి దినము.



సురేఖ



సురేఖ

## మా మాట

అనాడు భారతంలో కర్ణుడు
నేటి భారతంలో ఈ కర్ణుడు
భారతంలో కర్ణుని
త్యాగాల గురించి విన్నాను
నేను చూసిన కర్ణుడు
మీరే నాన్న
కదిలొచ్చే కురుక్షేత్రం అతడు
ఉవ్వెత్తున ఎగిసిన ఉప్పెన అతడు
అనుబంధానికి ఆనవాళు అతడు

స్వార్థమనే మనసు
ఏనాడూ ఎరుగని
ఓ నిస్వార్థపు
మహోన్నత వ్యక్తి అతడు
అదే మా నాన్న...






## About the Author

Si

# SCHOOL OF EMERGING WRITERS

Telangana Social Welfare
Residential Educational Institutions Society

9 789348 512048